ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలి

కడ్తాల్, ఫిబ్రవరి 23 : సమాజంలో ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలని సీఐ శివప్రసాద్ అన్నారు. మండల కేంద్రంలో కొలువైన లక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం స్వామి వారికి ప్రత్యేక పూజలు, లక్ష పుష్పార్చన, విష్ణు సహస్రనామ పారాయణం, హోమాలు తదితర కార్యక్రమాలు జరిగాయి. తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. అదే విధంగా గ్రామంలోని శివాలయంలో భద్రకాళివీర భద్రస్వామి వారి కల్యాణోత్సవం వైభవంగా జరిగింది. తెల్లవారుజామున ఆలయ ఆవరణలో అగ్నిగుండాల కార్యక్రమాన్ని నిర్వహించారు.

మాజీ వార్డు సభ్యుడి మృతి

కడ్తాల్, ఫిబ్రవరి 23 : కడ్తాల్ గ్రామ పంచాయతీకి చెందిన మాజీ వార్డు సభ్యుడు గూడెపు సాలయ్య అనారోగ్యంతో శుక్రవారం ఉదయం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి స్థానిక నాయకులతో కలిసి సాలయ్య మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించి లక్ష్మీనర్సింహారెడ్డి రూ.5 వేలు, శ్రీనివాస్‌రెడ్డి రూ.4 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో కోఆప్షన్ సభ్య డు జహంగీర్ బాబా, పీఏసీఎస్ డైరెక్టర్ వెంకటేశ్, నాయకులు నర్సింహ, లక్ష్మ య్య, రామచంద్రయ్య, మల్లయ్య, శ్రీను, శ్రీకాంత్, పెంటయ్య, అశోక్, వెంకటేశ్, మహేశ్, జంగయ్య, రమేశ్, అజయ్ పాల్గొన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒకరు మృతి

శంకర్‌పల్లి, ఫిబ్రవరి 23: గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన శంకర్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు.. మండల పరిధిలోని ఏర్వగూడకు చెందిన వెంకటేశ్ (31) వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తుండేవాడు. గురువారం వెంకటేశ్ ద్విచక్ర వాహనంపై మన్‌సాన్‌పల్లిలో బంధువుల విందుకు వెళ్లి తిరిగి అర్ధరాత్రి వస్తుండగా ఫత్తేపూర్ బ్రిడ్జి వద్ద ఎదురుగా వస్తున్న గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి ఏడాది క్రితమే వివాహం అయింది. 4 నెలల బాబు ఉన్నాడు. మృతుడి భార్య స్వాతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వినాయక రెడ్డి తెలిపారు.

సంత్ గాడ్గే బాబాను ఆదర్శంగా తీసుకోవాలి

సంత్ గాడ్గే బాబా చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తదితరులు

- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్‌టౌన్, ఫిబ్రవరి 23: స్వచ్ఛతే జీవితంగా బతికిన మహనీయుడు సంత్ గాడ్గే బాబా అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ దొంతుల సురేశ్‌కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన గాడ్గే బాబా చిత్ర పటానికి బీసీ సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు సూర్యారావుతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గాడ్గే బాబా తన జీవితాంతం పరిశుభ్రతకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని, స్వచ్ఛ భారత్ కోసం ఆయన చేసిన కృషి మరువలేదన్నారు. అంటరానితనాన్ని నిర్మూలించడం కోసం, మూఢనమ్మకాల నుంచి సమాజాన్ని మేల్కొల్పిన యోధుడు సంత్ గాడ్గే బాబా అని అన్నారు. ప్రతి రోజూ ఏదో ఒక ఊరు వెళ్లి ఊరంతా శుభ్రం చేసేవారన్నారు. బిడ్డ పుడితే జంతుబలి ఇచ్చే ఆచారాన్ని మహారాష్ట్ర నుంచి తరిమేసిన చైతన్యశీలి గాడ్గే బాబా అని కొనియాడారు. అనంతరం జననాయక్ భారతరత్న కర్పూర్ ఠాకూర్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో శ్రీశైలం, శ్రీనివాస్, అందె మోహన్, ఊషన్న, సత్యం, రమణ, శేఖర్, గోపాల్‌నారాయణ, రమేశ్, బాల్‌రాజ్, మాణిక్యం, దాసు, యాదయ్య, నవీన్‌కుమార్, శేఖర్, రంజిత్ పాల్గొన్నారు.

పాఠశాల నిర్మాణానికి స్థలం కేటాయించాలి

ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న ఇంజాపూర్ నాయకులు

తుర్కయాంజాల్, ఫిబ్రవరి 23: తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని ఇంజాపూర్‌లో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విస్తరణకు స్థలం కేటాయించాలని కోరుతూ శుక్రవారం ఇంజాపూర్‌వాసులు ధన్‌రాజ్, బొక్క వంశీధర్‌రెడ్డి, మల్లెల మైసయ్య ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ పాఠశాలలో 278 మంది విద్యార్థులు చదువుకుంటున్నారని తెలిపారు. పాఠశాల భవన నిర్మాణం 150 గజాలల్లో ఉండడంతో ఇరుకు గదుల్లో ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యేకు వివరించారు. ఇటీవల పీఎంశ్రీ పథకం కింద రూ.54లక్షలు విడుదలయ్యాయని, వచ్చే నాలుగేండ్లలో మరో రూ.2కోట్ల నిధులు పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు విడుదల కానున్న నేపథ్యంలో ప్రభుత్వం 1500 గజాల స్థలాన్ని కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే ప్రభుత్వ స్థలాన్ని కేటాయించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో తుర్కయాంజాల్ మున్సిపల్ కౌన్సిలర్లు కంబాలపల్లి ధన్‌రాజ్, కాకుమాను సునీల్, శివలింగం గౌడ్, బాలరాజ్, కాంగ్రెస్ నాయకులు ధన్‌రాజు, యాదగిరి, దర్శన్ పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక కృషి

సీసీరోడ్డు పనులు ప్రారంభిస్తున్న ఎంపీపీ కృపేశ్

ఇబ్రహీంపట్నంరూరల్, ఫిబ్రవరి 23 : గ్రామీణ ప్రాంతాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయటమే లక్ష్యంగా ముందుకెళ్తున్నామని ఎంపీపీ కృపేశ్ అన్నారు. మండల పరిధిలోని దండుమైలారం గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.10 లక్షలతో సీసీరోడ్డు పనులను శుక్రవారం జడ్పీటీసీ మహిపాల్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించటం కోసం ప్రభుత్వం నుంచి నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. అలాగే దండుమైలారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరమ్మతుల కోసం మండల పరిషత్ నిధుల నుంచి రూ.2 క్షలు కేటాయించినట్లు తెలిపారు. ఈ నిధులకు సంబంధించిన పనులపై వైద్యారోగ్యశాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రవణమోని మల్లీశ్వరి, పంచాయతీరాజ్ ఏఈ ఇంద్రసేనారెడ్డి, నాయకులు జంగయ్య, జగదీశ్, ఐలేశ్, ప్రేమ్, వెంకటేశ్, భాష, గిరి, శ్రీరాములు తదితరులున్నారు.

ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే చర్యలు తప్పవు

మొయినాబాద్, ఫిబ్రవరి 23: ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ గౌతంకుమార్ హెచ్చరించారు. కనకమామిడి గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 510లో ప్రభుత్వ భూములు కబ్జాకు గురవుతున్నాయని, సర్వే నంబర్ 51లో లావాణి భూములు విక్రయించారని ఫిర్యాదులు రావడంతో శుక్రవారం తహసీల్దార్‌తో పాటు రెవెన్యూ అధికారులు సర్వే నిర్వహించారు. సర్వే నంబర్ 51లో భూములు అమ్మిన వారికి, కొన్న వారికి పీవోటీ యాక్ట్ కింద నోటీసులు జారీ చేశారు. సర్వే నంబర్ 510లో సర్వే చేశామని.. ఎవరైనా ప్రభుత్వ భూమిని కబ్జా చేసినట్లు తేలితే భూమిని స్వాధీనం చేసుకోవడంతో పాటు వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఆయన వెంట ఆర్ఐ చంద్రమోహన్, సర్వేయర్ రవీందర్‌రెడి ఉన్నారు.

అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి

ఆదిబట్ల, ఫిబ్రవరి 23: మున్సిపాలిటీలోని శ్రీమిత్ర ఎస్టేట్‌లో అనధికార నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నాయకుడే కొర్రె జంగయ్య కోరారు. ఈ మేరకు శుక్రవారం మున్సిపల్ కమిషనర్‌కు ఆయన వినతిపత్రం అందచేశారు. ప్రభుత్వ అనుమతులకు మించి అక్రమంగా నిర్మాణ పనులు చేపడుతున్నారని తెలిపారు. ఈ నిర్మాణ పనులపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఇప్పటికైనా స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు.

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి



మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న సీపీఎస్ సంఘం సభ్యులు

శంకర్‌పల్లి, ఫిబ్రవరి 23: ప్రభుత్వ ఉద్యోగుల పట్ల గుదిబండలా మారిన సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని సీపీఎస్ ఉద్యోగ సంఘాల జిల్లా అధ్యక్షుడు తాహెర్ అలీ కోరారు. శుక్రవారం సీపీఎస్ సంఘం సభ్యులతో కలిసి ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కొమటిరెడ్డి వెంకట్‌రెడ్డిలను కలిసి హైదరాబాద్‌లో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీపీఎస్‌ను రద్దు చేసి 1980 రూల్స్ ప్రకారం పాత పెన్షన్ పద్ధతిని అమలు చేయాలని కోరారు. అన్ని రాష్ట్రాలు సీపీఎస్‌ను రద్దు చేశారని, తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల సమయంలో సీపీఎస్‌ను రద్దు చేస్తామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎస్ సంఘం సభ్యులు నాగవెళ్లి, ఉపేందర్, దర్శన్ గౌడ్, సురేందర్‌సింగ్, పంకజ్‌రెడ్డి, రవికిరణ్, విజయ్, భూలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే లాస్య నందితకు ఘన నివాళి

ఎమ్మెల్యే లాస్య నందిత చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

షాద్‌నగర్‌టౌన్, ఫిబ్రవరి 23 : సికింద్రాబాద్ కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే లాస్య నందిత మృతి పట్ల షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రజల మన్నలతో చిన్నవయస్సులోనే ఎమ్మెల్యేగా విజయం సాధించిన లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం బాధాకరమన్నారు. షాద్‌నగర్ ముఖ్యకూడలిలో శుక్రవారం ఆమె చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ గణేశ్, మున్సిపల్ చైర్మన్ నరేందర్, వైస్ చైర్మన్ నటరాజ్, కౌన్సిలర్ అంతయ్య, మండలాధ్యక్షుడు లక్ష్మణ్‌నాయక్, నాయకులు జూపల్లి శంకర్, శేఖర్, సుదీర్, రవి, సాయిప్రసాద్, శ్రీకాంత్, రాఘవేందర్, రమేశ్, మహేశ్, సద్దాం పాల్గొన్నారు.

ఎల్‌వోసీ అందజేత

బాధిత కుటుంబ సభ్యుడికి ఎల్‌వోసీ అందజేస్తున్న నాగర్‌కర్నూల్ జడ్పీ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీసింగ్

ఆమనగల్లు, ఫిబ్రవరి 23 : ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని విఠాయిపల్లి చెందిన కాసోజు ప్రమోద్ కూతురు తన్విశ్రీ అనారోగ్యంతో ప్రైవేటు దవాఖానలో చికిత్స పొందుతుంది. సర్జరీ కోసం నాగర్‌కర్నూల్ జడ్పీ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీసింగ్ ద్వారా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి ఎల్‌వోసి కోసం దరఖాస్తు చేయగా.. రూ.2.5 లక్షల మంజూరయ్యాయి. ఆ చెక్కును శుక్రవారం ఎమ్మెల్యే తరపున బాధిత కుటుంబానికి జడ్పీ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీసింగ్ అందజేశారు. కార్యక్రమంలో నరమోని తిరుమలేశ్, కాసోజు ప్రశాంత్, బన్నే శ్రీను, మధు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

ఇబ్రహీంపట్నంరూరల్, ఫిబ్రవరి 23 : మండల పరిధిలోని చర్లపటేల్‌గూడ గ్రామంలో మాజీ సర్పంచ్ కాల్లె గణేశ్ సహకారంతో వినిత్వేత ఆయుర్వేద సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత ఆయుర్వేద శిబిరాన్ని నిర్వహించారు. గ్రామంలో పెద్ద ఎత్తున పాల్గొని ఆరోగ్య సమస్యలకు సంబంధించిన పరీక్షలు చేయించుకున్నారు.

పరిసరాల శుభ్రత అందరి బాధ్యత

తుర్కయాంజాల్, ఫిబ్రవరి 23: మున్సిపాలిటీ పరిధిలోని వార్డులను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తుర్కయాంజాల్ మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం ఉదయం ఆయన పారిశుధ్య కార్మికుల పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వార్డుల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్మికులు పారిశుధ్యంపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ.. కాలనీలను శుభ్రంగా ఉంచాలని సూచించారు. కార్యక్రమంలో శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్, వినయ్, ఈఈ హరీశ్, మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు అందజేత

పరీక్షా ప్యాడ్లతో విద్యార్థులు

మంచాల, ఫిబ్రవరి 23 : మంచాల మండలం నోముల ప్రాథమిక పాఠశాలలో 158 మంది విద్యార్థులకు గ్రామానికి చెందిన పోలమోని విష్ణు యాదవ్ తన పుట్టిన రోజు సందర్భంగా శుక్రవారం పరీక్ష ప్యాడు, స్వీట్లను ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం రాజిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అందరి సహకారంతోనే అభివృద్ధి

కడ్తాల్, ఫిబ్రవరి 23 : అందరి సహకారంతోనే అభివృద్ధి సాధ్యమని ఎంపీటీసీ గోపాల్, పీఏసీఎస్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని రావిచేడ్ గ్రామంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.15 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామంలో చేపట్టే అభివృద్ధి పనుల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. గ్రామంలో ప్రతి కాలనీలో సీసీ రోడ్డు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీలను నిర్మిస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందజేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు యాదయ్య, జనార్దన్‌గౌడ్, అంజయ్య, రమేశ్, శంకరయ్య, వెంకటేశ్, సంతోశ్, మల్లయ్య, భిక్షపతి పాల్గొన్నారు.

డెయిరీ ఫామ్‌లపై పోలీసుల దాడులు

ఆదిబట్ల, ఫిబ్రవరి 23: ఆదిబట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలోని నాదర్‌గుల్‌లోని అక్షర స్కూల్ వెనుక భాగంలోని డెయిరీ ఫామ్‌లపై ఎస్‌వోటీ పోలీసులు చేశారు. నిషేధిత ఆక్సిటోసిన్ ఇంజెక్షన్ బాటిళ్లను తరలిస్తున్న ఒకరిని అరెస్టు చేశారు. మరో ఐదు గురు డెయిరీ ఫామ్‌ల యజమానులపై కేసులు నమోదు చేశారు. ఆదిబట్ల సీఐ రాఘవేందర్‌రెడ్డి తెలిపిన వివరాలు.. శుక్రవారం నాదర్‌గుల్‌లోని డెయిరీ ఫామ్‌లలో నిషేధిత ఆక్సిటోసిన్ ఇంజెక్షన్ బాటిళ్లను తరలిస్తున్నారనే సమాచారంతో ఎస్‌వోటీ పోలీసులు దాడులు చేశారు. ఆక్సిటోసిన్ ఇంజెక్షన్ బాటిళ్లు 230, నాలుగు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఇంజెక్షన్లను తరలిస్తున్న దినేష్‌రాయ్‌ను అరెస్ట్ చేశ్నారు. డెయిరీ ఫామ్ యజమానులు పెసరి మహేందర్‌రెడ్డి, కిషన్‌దేవ్, సానబోయిన రాధాకృష్ణామూర్తి, మహ్మద్ ఇమ్తియాజ్‌ఖాన్, ఇర్ఫాన్‌లపై కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. ప్రభుత్వం ఆక్సిటోసిన్ ఇంజెక్షన్లను నిషేధించిందన్నారు. వీటిని పాల ఉత్పత్తి పెంచడానికి పశువులపై ఉపయోగిస్తారన్నారు. ఇది పశువులతో పాటు పాలు తాగే మానవులపై ప్రతికూల ప్రభావాలను కలిగిస్తుందన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

కడ్తాల్, ఫిబ్రవరి 23 : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం జంగయ్య, ఉపాధ్యాయులు రాఘవేంద్రాచారి, రత్నమాల, చంద్రమోహన్, కౌసల్య, స్వేతామాధురి, గోవర్ధన్, భాస్కర్‌రావు, జంగయ్య, మల్లయ్య, శైలజ, సునీత, శోభారాణి, హేమలత, రవిప్రకాశ్‌రావు, ప్రసాద్‌రావు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎంపీడీవో బాల్‌రెడ్డి సేవలు మరువలేనివి

నందిగామ, ఫిబ్రవరి 23 : ఎంపీడీవోగా విధులు నిర్వహించి బదిలీపై వెళ్లిన ఎంపీడీవో బాల్‌రెడ్డికి శుక్రవారం నందిగామ మండల కేంద్రంలో అధికారులు, ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జడ్పీ వైస్ చైర్మన్ గణేశ్, ఎంపీపీ ప్రియాంక గౌడ్ మాట్లాడుతూ.. ఎంపీడీవో బాల్‌రెడ్డి ఎలాంటి పక్షపాతం లేకుండా తన విధులను సక్రమంగా నిర్వహించారన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు కొమ్ము కృష్ణ, కుమారస్వామిగౌడ్, చంద్రపాల్‌రెడ్డి, ఎంపీడీవో సుమతి, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థికసాయం

చర్లగూడలో బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్నత జడ్పీటీసీ అవినాశ్‌రెడ్డి

షాబాద్, ఫిబ్రవరి 23 : రెండు వేర్వేరు సంఘటనలో మృతి చెందిన నిరుపేద రైతు కుటుంబాలకు జడ్పీటీసీ పట్నం అవినాశ్‌రెడ్డి ఆర్థికసాయాన్ని శుక్రవారం అందజేశారు. అప్పారెడ్డి గూడ గ్రామానికి చెందిన కందివనం సత్యం కుటుంబ సభ్యులకు రూ. 20 వేలు, మండలంలోని చర్లగూడ గ్రామానికి చెందిన కొత్తమాల సత్తయ్య కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సాయాన్ని జడ్పీటీసీ అందజేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల మాజీ సర్పంచ్‌లు శ్రీనివాస్ గౌడ్, కౌకుంట్ల పుష్పమ్మ, ఎంపీటీసీ మధుకర్ రెడ్డి, నాయకులు రాజేందర్ రెడ్డి, సత్యనారాయణ, రామచంద్రయ్య, గోవర్ధన్ పాల్గొన్నారు.

ముదిరాజ్ సంఘం నియోజకవర్గ కమిటీ ఎన్నిక

ఇబ్రహీంపట్నంరూరల్, ఫిబ్రవరి 23 : ముదిరాజ్ సంఘం నియోజకవర్గ నూతన కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. ఇబ్రహీంపట్నంలో శుక్రవారం నిర్వహించిన సంఘం సమావేశంలో నియోజకవర్గ అధ్యక్షుడిగా గంట బిక్షపతి, ఉపాధ్యక్షులుగా రావుల యాదగిరి, గణేశ్, ప్రధాన కార్యదర్శిగా కావలి నర్సింహ, కోశాధికారిగా చక్రపాని, ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షుడిగా లింగం, యాచారం మండల అధ్యక్షుడిగా శ్రీకాంత్, అబ్దుల్లాపూర్‌మెట్ మండల అధ్యక్షుడిగా కావలి శ్రీశైలం, మంచాల మండల అధ్యక్షుడిగా జిలమోని సత్తయ్యతో పాటు 20 మందితో కమిటీని ఎన్నుకున్నారు.

ఘనంగా సామూహిక వ్రతాలు

సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహిస్తున్న భక్తులు

యాచారం, ఫిబ్రవరి 23: మండలంలోని తమ్మలోనిగూడ గేటు సమీపంలో ఉన్న వేంకటేశ్వరస్వామి గుట్టపై జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం సామూహిక వ్రతాలు వైభవంగా నిర్వహించారు. ముందుగా ఆలయంలోని స్వామి వారి మూలవిరాట్‌ను దర్శించుకొని అర్చనలు, పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను భక్తులు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లతానారాయణరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, నిర్వాహకులు ఉన్నారు.

సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ నర్మద

మంచాల, ఫిబ్రవరి 23 : గ్రామాల్లో నెలకొన్న సమస్యలను సత్వరమే పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని ఎంపీపీ జాటోతు నర్మద అన్నారు. శుక్రవారం మండల ప్రత్యేక సర్వ సభ్య సమావేశం జరిగింది. వివిధ సమస్యలను ఎంపీటీసీలు, ప్రత్యేక అధికారులు సభలో ప్రస్తావించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. గ్రామాల్లో నిరంతరం ప్రత్యేక అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి, వారి సమస్యలను తెలుసుకోవాలన్నారు.

ఎంపీడీవోకు సన్మానం

ఎంపీడీవోగా పనిచేసిన శ్రీనివాస్ యాదాద్రి జిల్లాకు బదిలీ కావడంతో అతడిని ప్రత్యేక సర్వసభ్య సమావేశంలో అధికారులు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు, వివిధ శాఖల అధికారులు సన్మానించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రాజేశ్వరి, ఎంపీడీవో బాలశంకర్, తహసీల్దార్ ప్రసాద్ రావు, ఈఆర్డీ తేజ్‌సింగ్, వివిధ శాఖల అధికారులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

సమిష్టి కృషితోనే గ్రామాల అభివృద్ధి

సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎంపీపీ ప్రియాంకగౌడ్

నందిగామ, ఫిబ్రవరి 23 : సమిష్టి కృషితోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ఎంపీపీ ప్రియాంకగౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో రూ.20 లక్షల నిధులతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. రానున్న రోజుల్లో ప్రభుత్వ సహకారంతో గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు అన్ని విధాలుగా కృషి చేస్తామన్నారు. అభివృద్ధి పనులకు పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు కొమ్ము కృష్ణ, దేపల్లి కుమారస్వామిగౌడ్, ఎంపీడీవో సుమతి, పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థినులు ధైర్యంగా ఉండాలి

షాద్‌నగర్‌రూరల్, ఫిబ్రవరి 23 : విద్యార్థినులు అత్యవసర సమయం లో ధైర్యాన్ని కోల్పోవద్దని షీటీం బృందం సూచించింది. ఫరూఖ్‌నగర్ మండలంలోని కమ్మదనం బాలికల గురుకుల పాఠశాలలో శుక్రవారం షీటీం బృందం విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు. అత్యవసర సమయాల్లో షీటీం నంబర్‌కు డయల్ చేయాలన్నారు. కార్యక్రమంలో షీటీం బృందం సభ్యులు, విద్యార్థినులు పాల్గొన్నారు.